RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 238 | ఆగస్టు 20, 2025 | వెల : రూ.3-00



రేషన్ డీలర్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

3లో..



# తెలుగువాడి విక్టరీ కోసం..

- తెలుగువాళ్లంతా ఒకటిగా ఉందాం
- వైస్ ప్రెసిడెంట్‌గా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకుందాం
- రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ దుర్వినియోగం చేస్తోంది
- రాధాకృష్ణన్ గెలిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదు
- ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ దుర్వినియోగం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికలను అపహాస్యం చేస్తోందని ఆరోపించారు. 'రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న ఇండి కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న ఎన్డీయే మరోవైపు' అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం హర్షణీయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందన్నారు. పీవీ నరసింహరావు తర్వాత తెలుగు వాడిని కూర్చోబెట్టే

మిగతా 3వ పేజీలో..



## అక్రమ యూరియా రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు




- ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందని ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ అన్నారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు



**వేద న్యూస్, రాయికల్** : రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ బోధనోపకరణాలను ప్రదర్శించారు. జిల్లా స్థాయికి ఎంపికైన 10 ఉత్తమ బోధనోపకరణాలను రూపొందించిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, హెచ్ఎం శ్రీనివాస్, అభయ్ రాజ్, రాజేందర్, మహేష్, రాము పాల్గొన్నారు.


## ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

**వేద న్యూస్, ఎంజీఎం:**



వరంగల్ జిల్లాలో ప్రస్తుతమున్న ఉష్ణోగ్రతలు వల్ల, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. గత మూడు రోజులుగా ఎంజిఎంలో 11 మలేరియా , 54 డెంగ్యూ కేసులు నమోదయినట్లు వైద్యులు తెలిపారు. జ్వర పీడితుల కోసం 25 ప్రత్యేక బెడ్లు ఏర్పాటు చేశామని ఓపీ వార్డు డ్యూటీ డాక్టర్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ సురక్షిత నీటిని సేవిస్తూ, ఎప్పటికప్పుడు వేడి ఆహారాన్ని భుజిస్తూ, సాధ్యమైనంత వరకు వర్షంలో తడవకుండా ఉండాలని, ఏమాత్రం జ్వరం, దగ్గు, చలి వేసిన ఆందోళన చెందకుండా దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యం చేయించుకోవాలని సూచించారు.

## రైతులు ఆందోళన చెందవద్దు



- జిల్లాలో ఎరువుల కొరత లేదు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితరు అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

## - రైతులు ఆందోళన చెందవద్దు - కలెక్టర్ సత్య శారద

**వేద న్యూస్, రాయపర్తి:**

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ మేనేజ్మెంట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. మన జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు, యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షి ంస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు.

యూరి యాకు ప్రత్యామ్నా



మిగతా 3వ పేజీలో..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- యూరియా కొరత..కేంద్రందే బాధ్యత..!

2లో..

# పాతికేండ్ల ప్రజాప్రస్థానం

- అవినీతి మచ్చ అంటని లీడర్
- పదవులకే వన్నె తెచ్చిన నేత పింగిళి రమేశ్
- నిత్యం ప్రజలతో మమేకమవడం ఆయన నైజం
- సామాన్య కార్యకర్త స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు
- గులాబీ పార్టీ అగ్రనేతలతో విశేష సత్సంబంధాలు..



**వేద న్యూస్, జమ్మికుంట:**

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పాతికేండ్ల ప్రజాప్రస్థానం ఆయనది.. ఇన్నేళ్ల కాలంలో ఆయన తనను ఆదరించిన ప్రజలను ఏ'నాడు' మరువకుండా.. వారి శ్రేయస్సు కోసం నిత్యం పరితపిస్తుండటం విశేషం. సామాన్య టీడీపీ కార్యకర్తగా మొదలైన ఆయన రాజకీయ జీవితం.. పాతికేండ్లుగా ప్రజాప్రతినిధిగా, పార్టీలో పలు కీలక పదవులు చేపట్టే దశకు చేరుకుని ముందుకు సాగుతోంది. ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో అవినీతి ఎంగిలి అంటకుండా తనదైన శైలిలో పనులు చేస్తూ.. చేపట్టిన ప్రతి పదవిలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న ఆ నాయకుడు మరెవరో కాదండోయ్.. కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్, విలాసాగర్‌వాసి పింగిళి రమేశ్.. నిజాయితీ, నిబద్ధతలకు మారు పేర్లుగా నిలిచేలా నిత్యం ఆయన కర్తవ్య దీక్షతో ముందుకెళ్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**- సామాన్య కార్యకర్తగా మొదలు**

దివంగత నేత, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి ఆశీర్వాదాలతో రాజకీయాల్లో అరంగేట్రం చేసిన పింగిళి రమేశ్.. నీతి, నిజాయితీ, నిబద్ధతలను మాత్రమే నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. అవినీతికి తావు లేకుండా నిక్కచ్చిగా పాలనలో ముందుకు సాగడమే తన ధ్యేయమని మాటల్లో చెప్పడమే కాకుండా చేతల్లో నిరూపిస్తూ.. ముందుకు సాగుతున్నారు. నాయకుడిగా ఆయన సేవల పట్ల అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభించడమే ఆయన పనితీరుకు నిదర్శనం.

**- శ్రమజీవుల కష్టం తెలిసిన నాయకుడు**




2001 ఆగస్టు 20న జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయిన రమేశ్.. ఆ తర్వాత కాలంలో పార్టీలోనూ, ప్రజా జీవితంలోనూ పలు పదవులు చేపట్టారు. ఈ క్రమంలో పదవులకే వన్నె తెచ్చే ప్రయత్నం.. శ్రద్ధతో అంత:కరణ శుద్ధితో చేసి.. తన దైన మార్క్ వేశారు. శ్రమజీవుల కష్టం తెలిసిన నాయకుడు పింగిళి రమేశ్.. కార్మిక, కర్షకులతో మాత్రమే కాకుండా వ్యాపారస్తులతో సైతం సత్సంబంధాలు కలిగి ఉన్న నేత. హమాలీ కార్మిక సంఘం నాయకుడిగానూ పని చేసిన రమేశ్.. అన్ని వర్గాల ఆదరణ పొంది.. జనరంజక నేతగా విశేష గుర్తింపు పొందారు. టీడీపీ నుంచి గులాబీ పార్టీలో 2010లో ఉప ఎన్నికల సమయంలో చేరిన రమేశ్.. గులాబీ పార్టీ అగ్రనేతలు హరీశ్‌రావుతో పాటు ఇతర అగ్ర లీడర్లతో విశేష సత్సంబంధాలు కలిగి ఉన్నారు.

**- ఆదరించిన ప్రజలకు అండగా ఉంటా**

ఇన్నేళ్ల తన రాజకీయ జీవితంలో తనను ఆదరించి ముందుకు నడిపించిన ప్రజలను మరువబోనని, ముఖ్యంగా తనను ప్రజాప్రతినిధిగా(సర్పంచ్) గెలిపించిన విలాసాగార్ గ్రామస్తులకు రుణపడి ఉంటానని పింగిళి రమేశ్ వెల్లడించారు. వారికి సేవ చేయడంలో నిర్లక్ష్యం వహించబోనని పేర్కొన్నారు. కార్మిక, కర్షకులతో పాటు వ్యాపారస్తులు సహకరించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనను ఆదరించిన జనానికి అండగా ఉంటానని చెప్పారు. కొండూరి రవీందర్‌రావుతో కలిసి పనిచేయడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని రమేశ్ పేర్కొన్నారు.

**- అందరివాడు రమేశ్**

ప్రజాసేవలోకి వచ్చే వారు ఆదర్శంగా తీసుకోవాలనుకునే బీసీ లీడర్ పింగిళి రమేశ్ నడవడిక ఉంటుందని పేర్కొనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పాతికేండ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా అవినీతి మచ్చ అంటకుండా.. సేవే మార్గంగా ముందుకు సాగుతుండటం విశేషం. ఈ క్రమంలోనే పింగిళి రమేశ్ అందరివాడుగా, అజాతశత్రువుగా, శ్రామికస్నేహశీలిగా, ప్రజల ఆత్మబంధువుగా పేరు గాంచారు. అన్ని వర్గాలలో చక్కటి గుర్తింపు, ఆదరణ పొందిన పింగిళి రమేశ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన అనుయాయులు ఆకాంక్షిస్తున్నారు. ప్రజాసేవలో అవనీతి మచ్చ లేకుండా సేవలు అందించడం అరుదని, అలాంటి నాయకులకు పదవులు వరించి రావాలని, ఆ కోవకు చెందిన లీడర్లలో పింగిళి రమేశ్ ముందు వరుసలో ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా, జమ్మికుంట హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా, జమ్మికుంట ఏఎంసీ చైర్మన్‌గా, ఆర్టీసీ డిపో హుజూరాబాద్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా పని చేసిన రమేశ్.. ప్రస్తుతం కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు.

# డీజే యజమానులకు కౌన్సెలింగ్

**వేద న్యూస్, చందుర్తి:**



రాబోయే గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి భావంతో జరపాలని చందుర్తి పోలీసులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై జె. రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని డీజే యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గణేశ్ పండుగ సందర్భంగా అధిక శబ్దం చేయరాదు, రాత్రి వేళల్లో డీజేలు వినిపించరాదు, ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. అనంతరం డీజే యజమానులను తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి, మంచి ప్రవర్తనకు హామీ తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.గణేశ్ ఉత్సవాలను శాంతి భద్రతలతో, సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలి. ఎవరు నియమాలను ఉల్లంఘించినా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతున్నాం అన్నారు. అలాగే ఎస్సై జె. రమేష్ మాట్లాడుతూ.. డీజే యజమానులు కౌన్సెలింగ్‌లో ఇచ్చిన హామీని తప్పక పాటించాలి. గణేశ్ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.

# కట్టెల పొయ్యి కష్టాలు పోయినయి


**వేద న్యూస్, అయోధ్య పురం :**



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట చేసే ఏజెన్సీ మహిళలకు ఇకనుండి కట్టెల పొయ్యి కష్టాలకు తెరపడింది. హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీల నుండి పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయోధ్యపురం ప్రధానోపాధ్యాయులు మన్నె చంద్రయ్య కొబ్బరికాయ కొట్టి గ్యాస్ పొయ్యి పై వంటను ప్రారంభించారు. పాఠశాలల ఆవరణలో కట్టెల పొయ్యి నుండి విలువడే పొగ తరగతి గదులలోకి పోవడం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు కళ్ళ మంటల వల్ల అసౌకర్యానికి గురయ్యారు. గాలి, వాతావరణ కాలుష్యం కూడా ఉంటుంది. గ్రామాల్లో పట్టణాలలో పాఠశాలల చుట్టుపక్కల ఇండ్లున్న వాళ్ళు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇక వంట వండే కార్మికుల కష్టాలు చెప్పనవసరం లేదని అయోధ్యపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీ మహిళ జేరిపోతుల భాగ్యమ్మ పొయ్యి ఊది ఊది ఊపిరి పోయేదని ఇకనుండి ఆ కష్టాలు ఉండవని హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్నాం సరైన సమయానికి వంట అందుబాటులో ఉంటుందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ ఏ పీ సి చైర్మన్ జేరిపోతుల దివ్య మండల విద్యాశాఖాధికారి కి, అధికారులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు.

# సిటీ కాలేజీలో వాణిజ్య శాస్త్ర తెలుగు పదకోశం తయారీ 2.0


**వేద న్యూస్, హైదరాబాద్:**




జాతీయ విద్యావిధానంలో భాగంగా వివిధ విభాగాలలో అన్ని భారతీయ భాషలల్లో పారిభాషిక పదకోశాల తయారీకి కేంద్ర ప్రభుత్వం ఒక విధానాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా వాణిజ్య శాస్త్ర పదకోశం (ఇంగ్లీష్-హిందీ-తెలుగు) తయారీ 2.0 కార్యశాల గవర్నమెంట్ సిటీ కాలేజీలో ప్రారంభమైంది. వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యశాలను ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ ప్రారంభించారు. ఐదు రోజులు జరిగే ఈ కార్యశాలలో వాణిజ్య శాస్త్ర, తెలుగు భాషా నిపుణులు గత ఏప్రిల్ నెలలో అనువాదం చేసిన పారిభాషిక పదాలను పునః పరిశీలన చేయటంతో పాటు కొత్త పదాలను కొన్నింటిని పదకోశానికి అందిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యశాల ఆగస్టు 19 నుండి 23 వరకు నిర్వహించబడుతుందని, కేంద్ర విద్యా శాఖకు చెందిన కేంద్ర శాస్త్రీయ సాంకేతిక పరిభాష సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుందని వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి, కార్యశాల కన్వీనర్ డా.కె.మల్లికార్జున రావు తెలిపారు. ఈ కార్యశాలలో పాల్గొంటున్న వారిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొ. నరేశ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా.సతీశ్, డా.రమేశ్, డా.సాలయ్య, ప్రొ. శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు డా.జె.నీరజ, డా.ఎన్. మృదుల ఉన్నారు. సిటీ కాలేజి కామర్స్ అధ్యాపకులు డా.ఎస్.ఝాన్సీ రాణి, న్యూఢిల్లీ ప్రతినిధిగా డా.ఇందర్‌దీప్ సింగ్, పాల్గొంటున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేద న్యూస్, రాయికల్ :**



రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రందే బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నా రని రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఉత్పత్తి అయ్యే యూరియా 90 శాతం తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు,బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల మధ్య వాణిజ్య వ్యాపార, రవాణా సౌకర్యార్థం కడెం,రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి,కమ్మనూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం, మల్లాపూర్ మండల్ బాదనకుర్తి బ్రిడ్జి,నిజాంబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం తన జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల నియోజ కవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మనూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబి య్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీల కు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు, తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,చింతల పెల్లి గంగారెడ్డి,బత్తిని నాగరాజు, నరసింహారెడ్డి,ఏలేటి రాజేందర్,రాజీవ్, జలపతి రెడ్డి, ఉప్పు లక్ష్మణ్, రాజారెడ్డి, మసుద్,బొద్దుల శివ,రాజేష్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడి విక్టరీ కోసం..

అవకాశం మనకు వచ్చిందన్నారు. ఇందుకోసం తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలని రేవంత్ కోరారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, ఎంఐఎం సహా అన్ని పార్టీలు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలని చంద్రబాబు, కేసీఆర్ , జగన్ , పవన్ కల్యాణ్ లకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలన్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదని, ఇండియా కూటమి అభ్యర్థి అని రేవంత్ రెడ్డి వివరించారు.

– ఎన్టీఆర్ స్ఫూర్తిని ప్రదర్శించాలి

ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారని, నంద్యాల ఉప ఎన్నికల్లో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలుగువాడు కీలక పదవిలో ఉండాలనే భావనతోనే ఎన్టీఆర్ సహకరించారని అన్నారు. ఇప్పుడు మరోసారి తెలుగునేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి వెనుకబడిన రైతు కుటుంబం నుంచి వచ్చారన్న సీఎం.. ఆయన న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని వివరించారు. ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందని అన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ , టీడీపీ, వైసీపీ, ఎంఐఎం సహా అన్ని పార్టీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాలని రేవంత్ రెడ్డి అన్నారు.

**– బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించాం**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కులగణన చేసి బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించామని రేవంత్ రెడ్డి వివరించారు. బీసీ బిల్లు ఆమోదం పొందాలంటే న్యాయకోవిదుడు కీలక పదవిలో ఉండాలన్నారు. రాధాకృష్ణన్ గెలిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదని అన్నారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని రేవంత్ రెడ్డి అన్నారు. తాము ఉత్తర, దక్షిణ భారత్ పేరిట విభజన రాజకీయాలు చేయట్లేదన్నారు. విభజన రాజకీయాల నుంచి దేశాన్ని రక్షించటం కోసం పోరాడుతున్నామన్నారు. ఇది తెలంగాణ వర్సెస్ తమిళనాడు అంశం కాదని ఆయన అభివర్ణించారు. కులగణన నివేదికపై తాము వేసిన స్వతంత్ర కమిటీ ఛైర్మన్ జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అని రేవంత్ వివరించారు. సీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో న్యాయం జరగాలంటూ ఇటీవల నివేదిక ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. బీసీలకు న్యాయం కోరుతూ నివేదిక ఇచ్చారు కనుక భవిష్యత్‌లోనూ న్యాయం చేస్తారన్నారు. తెలుగు వాళ్లంతా ఒకటిగా ఉండి తెలుగువాడిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.



## చందు ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి..పేదల పెన్నిధి మా మంత్రి కొండా సురేఖ మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని సాఫ్ట్ ఇన్ఫోటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అధినేత,వరంగల్ ఈస్ట్ కాంగ్రెస్ కొండా సోషల్ మీడియా కో ఆర్డినేటర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జ చందు మంత్రి కొండా సురేఖకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం గజ్జ చందు ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

# రేషన్ డీలర్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

### – 11 మందితో నిర్వహణ కమిటీ ఏర్పాటు   – నిర్వహణ అధికారి చింతకింది వెంకటేశం

**వేద న్యూస్, సిద్దిపేట:**

సిద్దిపేట రేషన్ డీలర్ల ఎన్నికలు నిర్వహించేందుకు 11 మందితో కమిటీ ఏర్పాటు చేశామని కమిటీ అధికారి చింతకింది వెంకటేశం (బెజ్జంకి) అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో 11 మందితో రేషన్ డీలర్ల నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, పోస్టులకు ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ సిద్ధం చేశామన్నారు. ఈ ఎన్నికలు ఈనెల 22 తారీఖున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. అనంతరం నామినేషన్ దాఖల్ అయిన తర్వాత 25 తారీఖు విత్ డ్రా ఉదయం 10 నుండి రెండు గంటల వరకు ఉంటుందన్నారు. నామినేషన్ పూర్తయిన తర్వాత ఆల్ఫాబెటికల్ ఆర్డర్ లో గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు గుర్తుల ఆధారంగా ప్రచారంలో ముందుకు వెళ్లాలన్నారు. ఈనెల 31న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నిర్ణయం 11 మంది ఎన్నికల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కటకం మొనయ్య, రాధా శంకర్, పాక రమేష్, బొజ్జ నరేందర్, మానకొండ స్వామి, బండి తిరుపతి, నస్కంటి




నాగరాజు (దుబ్బాక), చింతల పార్శారములు, గజ్వేల్ రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### – ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పోలీస్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనను విడుదల చేసి మాట్లాడారు.మండల పరిధిలోని వినాయక ఉత్సవాలు జరుపుకునే నిర్వాహకులు పోలీస్ శాఖ నుండి తప్పకుండా అనుమతులు పొందాలన్నారు.విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.డీజేలకు ఎటువంటి అనుమతులు లేవని,ఒకవేళ ఎవరైనా ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## ముందస్తు సమాచారం తప్పనిసరి

**వేద న్యూస్, నల్లబెల్లి :**



నల్లబెల్లి మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక నిర్వాహకులకు ఎస్సై ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్ని పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు poli-ceportal.tspolice.gov.in లింకు పై యొక్క గణేష్, మండపం వివరాలు అన్ని దిగువనా తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని పేర్కొన్నారు. సరైన సమాచారం ఇచ్చిన మండపలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సారైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్ఐ వి గోవర్ధన్ తెలిపారు.

## నిత్య అన్నదానానికి దాతల విరాళం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి అన్నదాన సత్రంలో ప్రతిరోజు అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగే విధంగా తమ వంతు సహాయంగా భద్రకాళి బోర్డు డైరెక్టర్ గాదె శ్రవణ్ రెడ్డి సోదరుడు, శ్రీనివాస్ రెడ్డి – లక్ష్మీ దంపతులు ఇరవై ఐదు వేల రూపాయలు ఆలయ ఈవో సునీతకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఇదే విధంగా భక్తులు తమ వంతు సహాయంగా విరాళాలు ఇస్తూ అమ్మవారి అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగే విధంగా మరియు ఆలయ అభివృద్ధికి సహకరించాలని, అమ్మవారి ఆశీర్వచనాలు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ డాక్టర్ బండారి శివ సుబ్రహ్మణ్యం, ఆలయ ధర్మకర్తలు మోత్కూరి మయూరి రాము, తోనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణ, పాలడుగుల ఆంజనేయులు, గాండ్ల స్రవంతి నార్ల సుగుణమ్మ, బింగి సతీష్ తోగరు క్రాంతి, అనంతుల శ్రీనివాస్, వెంటేశ్వర్లు ఆలయ సూపరిండెంట్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉద్యోగ మేళా

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ జిల్లా కేంద్రంలోని ములుగు రోడ్ లో గల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నేడు (బుధవారం) ప్రైవేటు ఉద్యోగు మేళా నిర్వహి%శీ%చనున్నట్లు జిల్లా ఉపాధి కార్యాలయం తెలిపింది. ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా జరిగే ఈ ఇంటర్వ్యూలలో హాస్పిటాలిటీ, ఆటోమేటివ్, ఎలక్ట్రికల్ సోలార్, హెల్త్ కేర్, డేటా ఎంట్రీ, బ్యూటీషియన్ వంటి విభాగాల్లో ఉద్యోగాలను భర్తీ చెయ్యనున్నారు. ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటతో పాటు వారికి సంబ%శీ%ధించిన స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో 20 తేదీ (నేడు)ఉదయం 11 గంటలకు వరంగల్ ములుగు రోడ్ బాలుర ఐటీఐ కళాశాలకి రావాల్సిందిగా వారు తెలిపారు.

## దేహ దానంతో వైద్య విద్యార్థులకు వైద్య బోధన

**వేద న్యూస్, హన్మకొండ :**



హన్మకొండ జిల్లా, బ్రాహ్మణవాడ నివాసి శోభన బోయిన ప్రభాకర్ యాదవ్ (76)విశ్రాంత డిగ్రీ కాలేజీ లెక్చరర్ మంగళవారం మృతి చెందారు. వారి సతీమణి ఉమాదేవి, కుమార్తెలు శ్రీలత, వాసవి, అల్లుడు సునీల్ సహకారంతో వారి కోరిక మేరకు సమాజ హితం కోరి, తన దేహాన్ని వైద్య విద్యా నిమిత్తం, మెడికల్ కాలేజీకి దానం చేయుటకు అంగీకరించారన్నారు. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో దేహాన్ని కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య కి అప్పగించారు. ఆనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ శశికాంత్, అనాటమీ విద్యార్థులు , సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణయ్ పార్థివ దేహాన్ని అనాటమీ విభాగానికి తరలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ శరీర దానం వల్ల వైద్య విద్యార్థుల శాస్త్ర పరిశోధనకు, సర్జరీ నేర్చుకోవడానికి, వైద్య విద్య నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. శరీర దానం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఎవరైనా వివరాలకు 8790548706, 9490133650 గల సెల్ నంబర్లను సంప్రదించవలసిందిగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, దత్తు యాదవ్, శ్రీనాథ్ బాబు, రామకృష్ణ మఠం, భక్తులు మహిళలు సత్యనారాయణ రెడ్డి, యోగా మాస్టర్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు, ఉపాధ్యక్షులు అనంతుల కేదారి, కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు మొహీనుద్దీన్, విశ్రాంత ఇంజనీర్ రాజగోపాల్ పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

యంగా రైతులకు నానో యూ నియన్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు.

**– ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్**

రాయపర్తి మండల కేంద్రం, పిరికెడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అర్హత వివరాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

**– ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను



పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల తాసిల్దార్ మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

వేద న్యూస్



# నిబంధనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకుందాం

## – సీపీ సన్ ప్రీత్ సింగ్

**వేద న్యూస్, హన్మకొండ :**




రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని అన్నారు. గణేష్ మండపాల నిర్వహకులు ఇందుకోసం ముందుగా తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో ఎట్టిపరిస్థితి లోను డిజేలను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలన్నారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం అని తెలిపారు.

విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

# ఆలయానికి మైక్ సెట్ బహూకరణ



**వేద న్యూస్, రాయికల్ :**

జగిత్యాల్ జిల్లా రాయికల్ మండల్ భూపతిపూర్ గ్రామంలోని నక్కలగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి సారంగాపూర్ మండల్ పెంబట్ల గ్రామానికి చెందిన పోతు శంకర్– ఉమ దంపతులు రూ.20 వేల విలువైన మైక్ సెట్ను బహూకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, వెంకటరమణ, ఆలయ కమిటీ చైర్మన్ మహేశ్, చంద్రశేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేద న్యూస్, రాయికల్ :**



జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ గోదావరి తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. రాయికల్ మండల్ జగన్నాథ్పూర్, నాయకపు గూడెం గ్రామ శివారులోని గోదావరి తీరప్రాంత ప్రజలకు వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఎస్సై సుధీర్ రావు, ఎంపీడీవో చిరంజీవి, మాజీ సర్పంచ్ ఆత్రం విజయ బీర్సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీర ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీవో

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**



ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో గోదావరి ప్రవాహాన్ని ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ వరప్రసాద్ మంగళవారం పరిశీలించారు. భారీవర్షల దృష్ట ఎస్ఆర్ యస్ పి గేట్లు తెరిసినందున గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బర్ల కాపలాదరులను గొర్ల కాపలాదారులను చేపలు పట్టే వారిని గోదావరి సైడ్ వెళ్ళవద్దు అని గ్రామ మైకులో చాటింంపు చేయుమని కార్యదర్శికి సూచించారు. ఎక్కువ వరద వస్తే ముంపుకు గురు అయ్యే కాలనీలో పర్యటించి ఇండ్లను కాలిచేసి జడ్పి హేచ్ఎస్ లో గాని సురక్షతమైన బంధువుల ఇండ్లలో ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, కార్యదర్శి ప్రసాద్ కారోబార్ రతన్, సిబ్బంది గంగాధర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు త్వరగా క్లియర్ చేయాలి

**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని సంబంధించిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలనన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలనన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలనన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూచించారు.ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృ ష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని చెప్పారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలన్నారు.విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.వారి మళ్ళీ రిపిటెడ్ గా దొంగతనాలకు పాల్పడితే గ్యాంగ్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.




అలాగే రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచినవారు ముందస్తుగా జిల్లా పోలీసులకు ఆన్లైన్ https://police-portal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు.

అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినా జిల్లా పోలీసు అధికారులు ఆడిషనల్ ఎస్పీ జి. రమేష్ ఉత్తమ సేవ, ఆర్ ఎస్ ఐ అశోక్ మహెూన్నత సేవా పథకం,యస్.ఐ ఖాలీలుల్ల ఖాన్, ఏ.ఎస్.ఐలు వెంకట్ రెడ్డి, రవి ప్రసాద్, ఏ.ఆర్.యస్.ఐలు యాదగిరి రెడ్డి,రవి కుమార్ హెడ్ కానిస్టేబుల్ మోహన్ రావు,గోవర్ధన్ రెడ్డిలకు సేవా పతకాలు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి కుమార్,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవల్లో తెలంగాణ అగ్రగామి

## – లబ్ధిదారులకే పోషకాహారం చేరేలా ఫేస్ రికగ్నిషన్ సిస్టం ను విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ

**వేదన్యూస్ డెస్క్:**

అంగన్వాడీ సేవల్లో తెలంగాణ మరో ముందడుగు వేసింది. లబ్ధిదారులకు నిజమైన పారదర్శకతతో పోషకాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ్ ట్రాకర్ యాప్లో స్ రికగ్నిషన్ సిస్టం (ఫీ=ూ) ను సమగ్రంగా అనుసంధానం చేసింది. అంగన్వాడీ సిబ్బంది లబ్ధిదారుల వివరాలను మొదటిసారి నమోదు సమయంలో ఫీ=ూ, లైవ్ ఫోటో క్యాప్చర్ ద్వారా నమోదు చేస్తారు. ఆ తరువాత ప్రతి నెల టేక్ హెూం రేషన్ పంపిణీ సమయంలో ఫేస్ మాచింగ్ ప్రక్రియను అనుసరించి సరైన లబ్ధిదారునికే సరకులు అందజేస్తారు. ఈ విధానం వలన నిజమైన లబ్ధిదారులకే పోషకాహారం చేరుతుంది. పోషకాహరం పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేయడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో అంగన్వాడీల ద్వారా పోషకాహరాన్ని మెరుగు పరిచేందుకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అయితే లబ్దిదారులకే పోషకాహరం అందించాలన్న ఉద్దేశంతో ఫీ=ూ విధానాన్ని తెలంగాణలో పక్కాగా అమలు చేస్తున్నారు. మంత్రి సీతక్క వరుస సమీక్షలతో నమోదు శాతం గణనీయంగా పెరుగుతోంది.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18,59,978 మంది టేక్ హెూమ్ రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 74.32 శాతం మందికి ఇప్పటికే ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా పోషకాహారం పంపిణీ జరుగుతోందని కేంద్ర పోషన్ ట్రాకర్ లో వెల్లడైంది. అంటే లక్ష్యిత లబ్ధిదారులే సద్వినియోగం చేసుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం పారదర్శకతను అమలు చేస్తోంది. ఈ విధానం వలన పాలు, గుడ్లు, బాలమృతం వంటి పోషకాహార సరుకులు ఎటువంటి దారి మళ్లింపులు లేకుండా నేరుగా లబ్ధిదారుల చేతికి చేరుతున్నాయి. ప్రభుత్వం దీన్ని ఇంకా విస్తరించి 90 శాతం కవరేజ్ లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఆ దిశగా అంగన్వాడీ సిబ్బందిని శిక్షణ ఇచ్చి, సాంకేతిక వనరులను మరింతగా వినియోగించేందుకు చర్యలు ప్రారంభించింది. రాబోయే నెలల్లో మరింత మంది లబ్ధిదారులు ఈ వ్యవస్థలో నమోదు కాబోతున్నారు.



ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఫేస్ రికగ్నిషన్ సిస్టం వలన లబ్ధిదారులకే సరుకులు అందుతున్నాయి. ఇది పోషకాహారం పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చింది. తెలంగాణ ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. మా లక్ష్యం 90 శాతం కంటే ఎక్కువ నమోదు సాధించడం. ప్రతి చిన్నారికి, ప్రతి తల్లికి సరైన సమయానికి పోషకాహారం చేరేలా ప్రభుత్వం చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలనిస్తున్నాయి” అని పేర్కొన్నారు. అంగన్వాడీ సేవల్లో వినియోగంతో విశేష ప్రగతిని సాధించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073